నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జగిత్యాల

శనివారం 2 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 2, 2023
JAGTIAL
పేజీలు : 8
PAGES

..మధ్యపేజీలో

# బీఆర్ఎస్‌కు వెన్నుదన్నుగా..




- ఆది నుంచీ గులాబీ పార్టీ వెంటే ఉమ్మడి జిల్లా ప్రజానీకం
- ప్రతి సందర్భంలోనూ మద్దతు
- ప్రతి ఎన్నికలోనూ భారీ మెజార్టీ
- 2014, 2018లో గులాబీకే పట్టం
- ఈసారి కూడా అదే రిపీట్ అవుతుందంటున్న విశ్లేషకులు
- విజయం తమదే అంటున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- అయినా అన్ని పార్టీల్లోనూ టెన్షన్.. టెన్షన్
- పోలింగ్ సరళిపై ఆరా.. గెలుపోటములపై బేరీజు
- నిశ్శబ్ద ఓటుపై తర్జన భర్జన
- రేపటి ఉదయం దాకా నిరీక్షణే

ఉద్యమ సమయంలోనే కాదు.. రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా ప్రజానీకం గులాబీ పార్టీకి అండగా నిలుస్తూ వస్తున్నది. సందర్భమేదైనా.. ఎన్నిక ఏదైనా మద్దతు ప్రకటిస్తున్నది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ కారుకే జై కొట్టింది. మెజార్టీ సీట్లు కట్ట బెట్టి.. ఆశీర్వదించింది. అయితే, ఆ రెండు ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలువబోరంటూ జోరుగా ప్రచారం సాగింది. కానీ, ఓట్ల లెక్కింపు తర్వాత చూస్తే ఒకటీ రెండు మినహా మెజార్టీ స్థానాల్లో గులాబీ జెండా ఎగిరింది. ఇప్పుడు కూడా అదే తరహాలో ప్రచారం జరుగుతుండగా, కౌంటింగ్ తర్వాత మళ్లీ మెజార్టీ సీట్లు కారు ఖాతాలోకి చేరుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే తరుణంలో గులాబీ పార్టీ అభ్యర్థులు గెలుపు ధీమా వ్యక్తం చేస్తుండగా, ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలో కొట్టుమిట్టాడుతున్నాయి. రేపటి కౌంటింగ్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

- కరీంనగర్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# 77.26 శాతం పోలింగ్

## 13 నియోజకవర్గాల్లో నమోదు

- తేలిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్క
- ఓటు వేసింది 24,56,146 మంది
- 2018 ఎన్నికలతో పోలిస్తే పెరిగిన ఓటర్లు
- అయినా తగ్గిన ఓటింగ్ శాతం

| ఎన్నికలు జరిగిన సంవత్సరం | ఓటర్లు | పోలైనవి | శాతం |
|---|---|---|---|
| 2014 | 28,27,556 | 20,42,857 | 72.24 |
| 2018 | 27,86,918 | 22,14,452 | 79.45 |
| 2023 | 31,78,980 | 24,56,146 | 77.26 |

..వివరాలు 2లో





సిరిసిల్ల క్యూలైన్లలో గుర్తింపు కార్డులను చూపుతున్న మహిళలు

అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్ల లెక్క తేలింది. పూర్వ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 77.26 శాతం పోలింగ్ నమోదైంది. 2018 ఎన్నికలతో పోలిస్తే ఈ సారి ఓటింగ్ శాతం తగ్గింది. ఒక్క హుస్నాబాద్ మినహా పన్నెండు నియోజకవర్గాల్లోనూ తగ్గుదల కనిపించింది. ప్రధానంగా పట్టణవాసుల కంటే గ్రామీణ ఓటర్లే అత్యధికంగా ఓటుహక్కును వినియోగించుకోవడం కనిపించింది. మరోవైపు అంతటా మహిళా చైతన్యం వెల్లివెరిసింది. రెండు మూడు నియోజకవర్గాలు మినహా ప్రతి నియోజకవర్గంలోనూ వారే ఎక్కువగా ఓటు వేసినట్లు స్పష్టమైంది.

- కరీంనగర్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# మంత్రపురి గడ్డపై గులాబీ జెండా

- బీఆర్ఎస్‌కే ఓటర్ల బ్రహ్మరథం
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- కార్యకర్తలతో కలిసి పోలింగ్ సరళిపై ఆరా

.. 8లో

# కష్టపడ్డ గులాబీ శ్రేణులకు కృతజ్ఞతలు

- రాజన్న ఆశీస్సులతో బీఆర్ఎస్ గెలుపు ఖాయం
- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

..వివరాలు 8లో

# రామగుండంలో ధర్మమే గెలుస్తుంది



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

- ఇక్కడి ప్రజలపై పూర్తి విశ్వాసమున్నది
- సీఎం కేసీఆర్‌కే కోల్‌బెల్ట్ కార్మికుల మద్దతు
- రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

..వివరాలు 8లో

# ఓటువిడుపు

- అసెంబ్లీ పోలింగ్ తర్వాత సేదతీరిన అభ్యర్థులు
- తొలిరోజు కుటుంబ సభ్యులతో కబుర్లు
- పోలింగ్ సరళిపై కార్యకర్తలతో చర్చలు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మునిగి తేలిన అభ్యర్థులు, గురువారం పోలింగ్ ముగియడంతో శుక్రవారం ఇలా కనిపించారు. ఇంట్లో కుటుంబసభ్యులతో కలిసి సరదాగా గడిపారు. తమను కలిసేందుకు వచ్చిన కార్యకర్తలతో ముచ్చటించారు. పోలింగ్ జరిగిన తీరుపై చర్చిస్తూ.. గెలుపోటములపై బేరీజు వేస్తూ గడిపారు.

- జగిత్యాల, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ)



..మధ్యపేజీలో